క్లుప్తంగా

ప్రజా శ్రేయస్సు కోసం సీఎం కృషి



గర్భిణులకు సీమంతం చేసి, ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ప్రజా శ్రేయస్సు కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ ముగింపు కార్యక్రమం స్థానిక పీఆర్ అతిథి గృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, గోపాలపట్నం, సత్యవరం సర్పంచ్‌లు పన్నీరు బాబ్జి, సకిలేటి రాము, పాల్తేరు ఎంపీటీసీ ఇసరపు సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు జి.సౌజన్య, మహ్మద్ నిషా, గ్రామ ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధి కేశనకుర్తి సత్తిబాబు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమి పూజ



కొత్తూరు వద్ద భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

రాంబిల్లి: కొత్తూరు నుంచి యలమంచిలి వరకు దెబ్బతిన్న రోడ్డు పనులకు శనివారం కొత్తూరు వద్ద ఎమ్మెల్యే రమణమూర్తిరాజు (కన్నబాబు) భూమి పూజ చేశారు. రూ 2.14 కోట్లతో ఈ రోడ్డు పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ), యలమంచిలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు రొంగలి జగన్నాథం, ఎంపీపీలు జి.శిరీష శ్రీనుబాబు, బోదెపు గోవింద్, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, సర్పంచ్ నానేపల్లి లక్ష్మీసాయివర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఐదుగురి ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పీడీ శ్రీనివాసరావు

ఎస్.రాయవరం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి విభాగంలో నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీల్లో అండర్ –17లో ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు పీడీ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. గత నెల 29న ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపారన్నారు. కె కావ్య, పి.జానకీలక్ష్మి, ఎ.భార్గవి, కె.ఫణీంద్ర, బి.భార్గవి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

నక్కపల్లి ఆస్పత్రిలో క్లీన్ అండ్ గ్రీన్



ఆస్పత్రిలో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహిస్తున్న హెటెరో సిబ్బంది

నక్కపల్లి : స్థానిక 50 పడకల ఏరియా ఆస్పత్రిలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా హెటెరె పరిశ్రమకు చెందిన సిబ్బంది ఇక్కడ ఆస్పత్రి ఆవరణలో పిచ్చిమొక్కల తొలగించి, ఆస్పత్రి లోపల విభాగాల్లో శుభ్రం చేశారు. ప్రతి శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు కంపెనీ ప్రతినిధులు సుబ్బారెడ్డి, కుళ్లాయిరెడ్డి , రాజారెడ్డిలు తెలిపారు.

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ప్రజారోగ్యానికి సీఎం జగన్ పెద్దపీట



లింగాల కాలనీలో నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



వేంపాడులో మెగా వైద్య శిబిరానికి హాజరైన వైద్య సిబ్బంది



పెదపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు



వృద్ధురాలి ఆరోగ్యంపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

• ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

నక్కపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా శనివారం వేంపాడు ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఇటువంటి వైద్య సేవలను దేశంలోనే మొదటిసారిగా మన రాష్ట్రంలోనే అందిస్తున్నట్టు చెప్పారు. ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గొడిచర్ల పీహెచ్‌సీకి చెందిన డాక్టర్ మురళీకృష్ణారెడ్డి, డాక్టర్ సుకన్యలతోపాటు,విశాఖ నుంచి వచ్చిన మరో ఇద్దరు వైద్యనిపుణులు ఈశిబిరంలో సేవలంది, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కిడ్నీ, గుండె వ్యాధులు, పక్షవాతం వంటి సమస్యలతో ఈ శిబిరానికి వచ్చిన సుమారు 11 మందిని విశాఖలోని కేజీహెచ్, ఆరోగ్యశ్రీపరిధిలో ఉన్న నెట్‌వర్క్ ఆస్పత్రులకు సిఫారసు చేశారు. వేంపాడు, అమలాపురం, కొత్తూరు గ్రామాలకు చెందిన 532 మంది పైగా ఈ వైద్యశిబిరంలో వైద్య సేవలు పొందారు.ఈశిబిరంలో యోగాసనాల వల్ల ఉపయోగాలను తెలియజేశారు.అంగన్‌వాడీసిబ్బంది పోషకవిలువలతో తయారు చేసిన ఆహార పదార్థాలను ఇక్కడ ప్రదర్శించారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైస్ఎంపీపీ వీసం నానాజీ,సర్పంచ్ ఏడిద నూకరత్నం, పీఏసీఎస్ పర్సన్ఇన్‌చార్జి పొడగట్ల పాపారావు, మండల పార్టీ అధ్యక్షుడు శీరంనర్సింహమూర్తి,తహసీల్దార్అంబేడ్కర్,ఎంపీడీవో శ్రీనివాసరావు, పరిపాలనాధికారి సీతారామరాజు,ఎంపీటీసీలు లొడగల చంద్రరావు, కుంచామదు,సురేష్‌రాజు పాల్గొన్నారు.

పాయకరావుపేట: రాష్ట్రంలో ప్రజలందరికీ ఆరోగ్య భరోసా కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. స్థానిక లింగాల కాలనీలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూడా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేయవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పాయకరావుపేట పీహెచ్‌సీ వైద్యాధికారి విద్యాసాగర్, వైద్యులు వి.పద్మప్రియ, సౌజన్య, ఇషాక్ మహమ్మద్, కనకలక్ష్మి సుమారు నాలుగు వందల మందికి వైద్యసేవలందించారు. ఎంపీడీవో ఎ.సాంబశివరావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాస్, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, డీటీ కె.నూకరాజు, లీడ్ క్యాప్ డైరెక్టర్ వేమగిరి కల్యాణి లక్ష్మణ్, సచివాలయ కార్యదర్శి జె.చంద్రశేఖర్, మండల కోఆప్షన్ సభ్యుడు కాదా రామకృష్ణ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం:జగనన్న ఆరోగ్య సురక్ష పథకం గ్రామీణ ప్రజలకు వరమని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండల కేంద్రం ఎస్.రాయవరం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, బీపీ షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పెనుగొల్లు,సర్వసిద్ధి వైద్యాధికారులు శక్తిప్రియ,రాజేశ్వరిలతో పాటు నక్కపల్లి సీహెచ్‌సీ గైనకాలజిస్ట్ జయ వైద్య సేవలు అందించారు. 394 మంది ఇక్కడ వైద్య సేవలు పొందారు. వీరిలో 16 మందిని మెరుగైన వైద్యసేవల కోసం ఆస్పత్రులకు తరలిస్తున్నట్టు వైద్యాధికారి శక్తిప్రియ తెలిపారు. జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ కోన లోవలక్ష్మి, సర్పంచ్ భూపతి అప్పారావు, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహసీల్దార్ విజయ్ కుమార్,ఎంఈవోలు పి.అప్పారావు, మూర్తి, సర్పంచ్ మైలపల్లి, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్కోజు ఆదిమూర్తి,కుర్రా కాశి, అద్దేపల్లి నూకనాయుడు,చల్లపల్లి సత్యనారాయణ కర్రి పెదబ్బాయి పాల్గొన్నారు.

విధిగా పోషకాహారం తీసుకోవాలి

చిన్నారులు, బాలింతలు, గర్భిణులు విధిగా పోషకాహారం తీసుకోవాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఎస్.రాయవరంలో ఏర్పాటు చేసి పోషకాహార స్టాల్స్‌ను ఆయన సందర్శించి, మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని విధిగా సకాలంలో లబ్ధిదారులకు అందివ్వాలని సూచించారు.జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ కోన లోవలక్ష్మి , అంగన్‌వాడీ సూపర్ వైజర్‌తులిసి,, ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కోటవురట్ల: ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లిన ఘనత సీఎంజగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు అన్నారు. తంగేడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ ఉమాదేవి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నేరుగా ప్రజల వద్దకే వైద్యులను పంపించి పూర్తి స్థాయిలో పరీక్షలు చేయిస్తున్నారన్నారు. జెడ్పీటీసీ ఉమాదేవి మాట్లాడుతూ ప్రజలకోసం ఇంతలా ఆలోచించే సీఎంనుఇది వరకు ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు. శిబిరంలో ఐదుగురు వైద్యులు 226 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నలుగురిని ఆరోగ్యశ్రీకి రిఫర్ చేశారు. కంటి ఆపరేషన్లకు 32 మందిని సిఫారసు చేశారు. మండల ప్రత్యేకాధికారి ఉదయశ్రీ, ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, వైఎస్సార్ సీపీ నాయకులు లక్ష్మీనరసింహరాజు, సిద్దాబత్తుల సత్యనారాయణ,,సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

• ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు

యలమంచిలి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే యు.వి రమణమూర్తిరాజు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన యలమంచిలి మండలం ఏటికొప్పాక, మున్సిపాలిటీ పరిధి పెదపల్లి గ్రామంలో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి,నియోజకవర్గ పరిశీలకుడు రొంగలి జగన్నాథం, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మతో కలసి ప్రారంభించారు. ముందుగా ఏటికొప్పాకలో ఆరోగ్య సురక్ష కార్యాక్రమాన్ని జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణిరాము, ఎంపీపీ బోదెపు గోవింద్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం యలమంచిలి పురపాలక సంఘం పరిధిలో పెదపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అర్బన్ క్లినిక్ సెంటర్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ రమాకుమారితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి పట్టణంలో సుమారు రూ.రెండు కోట్ల సమకూర్చిన ఆధునిక పరికరాలతో త్వరలోనే సీహెచ్‌సీ అందుబాటులోకి రానున్నదని తెలిపారు. అంతకు ముందు మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, నియోజకవర్గ పరిశీలకుడు రొంగలి జగన్నాథం మాట్లాడుతూ ప్రభుత్వం కలిప్తిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు,అత్రెపు గుప్తా,కౌన్సిలర్లు దాసరి చిన్నమ్మలు,దుంగా అచ్యుతరావు,పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, రూరల్ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ, కోఆప్షన్ సభ్యులు షేక్ సయ్యిద్‌బీబీ, మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు,ఎంపీడీవో అప్పలనాయుడు,తహసీల్దారు రాణీ అమ్మాజీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు,టీపీవో శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మునగపాక: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు తెలిపారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలందించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. స్థానిక సచివాలయ పరిధిలోని హైస్కూల్‌లో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.30 కోట్లతో ఆస్పత్రులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించి, అంగన్‌వాడీలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. ఎంపీడీవో మన్మథరావు,నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం,డీసీసీబీ మాజీ చైర్మన్ యు.సుకుమారవర్మ, సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోనపల్లి రామ్మోహనరావు, మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, డీపీఎం జగదీష్, వైద్యాధికారి విమలగిరి, డీఎల్‌డీవో మంజులావాణి, ఎంపీటీసీ బోదకుర్తి గణేష్ తదితరులు పాల్గొన్నారు. .వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఇటువంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

రాంబిల్లి: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. మురకాడ సచివాలయం వద్ద శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు పాలనలో కుక్క, పాము కాటులకు మందులు లేక ప్రజలు నానావస్థలు పడేవారన్నారు. జగనన్న పాలనలో వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులను నియమించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ), యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీసీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, వైస్ ఎంపీపీలు కొటాపు లక్ష్మివడ్డికాసులు, కశిరెడ్డి నర్సింగరావు, సర్పంచ్ బొద్దపు కనకఅప్పన్నదొర, ఎంపీడీవో కె.ఎస్. కొండలరావు, తహసీల్దార్ పి. భాగ్యవతి, వైద్యాధికారి ఆర్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): బడుగు,బలహీన వర్గాల ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు తెలిపారు. అచ్యుతాపురం మండలంలోని ఖాజీపాలెం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించిన ఆయన మాట్లాడారు. 380 మందికి ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేశారు. 85 మందికి బీపీ, 40 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు. 114 మందికి కంటి పరీక్షలు జరిపారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, నియోజక వర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు రొంగళి జగన్నాథం, సర్పంచ్ నర్సింగరావు, కో-ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, వైద్యులు కల్యాణి, శ్రావణి, సుభాష్, భావన పాల్గొన్నారు.



వేంపాడులో వైద్య శిబిరానికి వచ్చిన జనం



ఎస్.రాయవరంలో మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



తంగేడు వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు



పెదపల్లి ఆరోగ్య సురక్ష శిబిరానికి హాజరైన ప్రజలు



ఖాజీపాలెం వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



మునగపాకలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

ఘనంగా అన్న సమారాధనలు



కొరుప్రోలు బీసీ కాలనీలో గణపతి మండపం వద్ద అన్న సమారాధన నిర్వహిస్తున్న మహిళలు



మునగపాకలో అన్న సమారాధన ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

మునగపాక: గణపతి ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా శనివారం అన్న సమారాధనలు నిర్వహించారు. స్థానిక బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ప్రారంభించి వినాయకున్ని దర్శించుకున్నారు. సంతబయిల శెట్టిబలిజ వాసులు ఏర్పాటు చేసిన వినాయకున్ని దర్శించుకొని ప్రసాద్ పూజలు చేశారు. ఆయన వెంట ఉత్సవకమిటీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు,వార్డు సభ్యులు దాడి పోలీసు, అంబేడ్కరిజమ్ పునాది అసోసియేషన్ కన్వీనర్ రాజాన బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: మండలంలోని పలు గ్రామాల్లో గణపతి మండపాల వద్ద భారీ ఎత్తున అన్న సమారాధనలు నిర్వహించారు. ఎస్.రాయవరం, కొరుప్రోలు, తిమ్మాపురం తదితర గ్రామాల్లో శనివారం అన్న సమారాధన జరిగింది.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



పాములవాకలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

కోటవురట్ల: వైఎస్సార్ వాహనమిత్ర నగదు జమ కావడంతో ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుతున్నారు. పాములవాకలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఏటా రూ.10 వేలు నగదు అందిస్తున్నారన్నారు.

జాతీయ స్థాయి ఓపెన్ కరాటేలో విద్యార్థుల ప్రతిభ

కశింకోట: తాళ్లపాలెంలో ఉన్న గాయత్రి స్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ కాటా విభాగంలో బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన పోటీల్లో పాల్గొన్న డి.బిందుశ్రీ, సీహెచ్ మోనిక, ఎం.వెంకట్ బంగారు పతకాలు, సీహెచ్ వైష్ణవి, సీహెచ్ యశ్వంత్ వెండి పతకాలు, కె.లోకేష్, సీహెచ్ నీరజ్‌నాయుడు కాంస్య పతకాలను గెలుచుకున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ బి.రామకుమార్, ప్రిన్సిపాల్ వై.నగేష్ శనివారం తెలిపారు.

రైతుల సహకారంతో పీఏసీఎస్ అభివృద్ధికి కృషి



రైతులకు చెక్కును అందజేస్తున్న రమాకుమారి, కొండబాబు, బోదెపు గోవింద్

యలమంచిలి: రైతుల సహకారంతో కొక్కిరాపల్లి పీఏసీఎస్ అభివృద్ధికి కృషి చేస్తానని పర్సన్‌ఇన్‌చార్జి మళ్ల కొండబాబు అన్నారు. శనివారం పీఏసీఎస్ కార్యాలయంలో 69వ మహాజన సభ నిర్వహించారు. ఈ సమాశంలో ముఖ్య అతిథులుగా స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, ఎంపీపీ బోదెపు గోవింద్ పాల్గొన్నారు. 2022–23 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నివేదికను, జమా ఖర్చులను సభ్యులకు తెలియజేశారు. 154 మంది రైతులకు వడ్డీ రాయితీ చెక్కులను మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి,ఎంపీపీ బోదెపు గోవింద్ అధ్యక్షుడు మళ్ల కొండబాబు అందజేశారు. అధికంగా ధాన్యం సరఫరా చేసిన తోట గణేష్, గొర్లె మురళి, గొర్లె వీరునాయుడును ఘనంగా సత్కరించారు. అనంతరం పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి కొండబాబు మాట్లాడుతూ రైతులందరూ సకాలంలో బకాయిలు చెల్లించాలని కోరారు. విశాఖ డైరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసీరావు విగ్రహం ఏర్పాటు చేయడానికి తీర్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు అత్రెపు గుప్తా,బెజవాడ నాగేశ్వరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ సయ్యద్ బీబీ,పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర,కొఠారు కొండబాబు,దాసరి కుమార్,పిల్లా త్రినాథ్,కర్రి జయలక్ష్మి, పందిరి రాంబాబు,యర్రంశెట్టి చినబాబులు పాల్గొన్నారు.

లక్కబొమ్మల తయారీలో ప్రత్యేకతకు కృషి చేయాలి



మాట్లాడుతున్న లేపాక్షి ఓఎస్‌డీ లక్ష్మీనాథ్

కోటవురట్ల: లక్కబొమ్మ కళాకారులు సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని లేపాక్షి ఓఎస్‌డీ ఐ.వి.లక్ష్మీనాథ్ అన్నారు. కైలాసపట్నంలో లక్కబొమ్మ కళాకారులకు రెండు నెలల పాటు లేపాక్షి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. కొత్త డిజైన్లు, ఆధునికత, సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా..., అలంకరణకు మాత్రమే కాకుండా వినియోగానికి పనికొచ్చేలా ఎటువంటి బొమ్మలు తయారు చేయాలో డిజైనర్లు కె.అశ్విన్, ఆనంద్‌బాబు కళాకారులకు తర్ఫీదు ఇచ్చారు. శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఓఎస్‌డీ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఏటికొప్పాకకు లక్కబొమ్మల తయారీలో ఓ బ్రాండ్ ఏర్పడిందన్నారు. కై లాసపట్నం కళాకారులు కూడా నూతనత్వం, ప్రత్యేకత వచ్చేలా బొమ్మలు తయారు చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు మాట్లాడుతూ కై లాసపట్నంలో లక్కబొమ్మల విక్రయాలకు లేపాక్షి ద్వారా స్టోర్ ఏర్పాటు చేసి, ప్రోత్సహించాలని కోరారు. జెడ్పీటీసీ ఉమాదేవి, ఎంపీటీసీ శానాపతి రమణ, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ వి.వెంకటలక్ష్మి, పి.రాంబాబు, కళాకారులు టి.రాంబాబు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో వర్షం



పి.ధర్మవరం వద్ద ఉరకలేస్తున్న వరాహనది



రాంబిల్లిలో ఈదురుగాలులు

రాంబిల్లి: మండలంలో శనివారం సాయంత్రం ఈదురుగాలులతో భారీ వర్షం పడింది. అక్కడక్కడ చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మతు పనులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ఎస్.రాయవరం:మండలంలో శనివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. రెండు రోజుల క్రితం ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు వరాహనది ఉరకలేస్తూ ప్రవహిస్తోంది. కొరుప్రోలు , పెదగుమ్ములూరు,పెద ఉప్పలం చెరువులకు నీరుపూర్తి స్థాయిలో చేరింది.

వరాహకు జల కళ



వరాహలో ప్రవహిస్తున్న వరదనీరు



దిమిలి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మైనర్ శారద నది

కోటవురట్ల: వరాహకు వరదనీటితో జలకళ వచ్చింది. ఎగువ ప్రాంతంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వరాహనదిలోకి భారీగా నీరు చేరుతోంది. యండపల్లి వద్ద వరద తాకిడి కనిపిస్తోంది. పాతరోడ్డు వద్ద సర్పానది కూడా కలియడంతో మరింత ఉధృతి కనిపిస్తోంది. నిండుగా ప్రవహిస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ వరికి సాగునీటి కొరత ఉండదని భావిస్తున్నారు.

నదుల్లో పెరిగిన నీరు

రాంబిల్లి: మేజర్, మైనర్ శారద నదుల్లో శనివారం నీరు పెరిగింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మరోపక్క సాగునీటి కాలువలలోనూ నీరు పరవళ్లు తొక్కుతోంది. నదుల్లో నీరు పెరగడంతో సాగునీటి ఇబ్బందులు తప్పుతాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.